ప్రజాశక్తి

మంగళవారం 17 జూన్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యుడు, సిఐటియు నేత

త్రిమూర్తులు ఆకస్మిక మృతి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పలువురు నేతల నివాళి

త్రిమూర్తులు

త్రిమూర్తులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్‌సి లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి-పెనమలూరు (కంకిపాడు)

సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు పెనమలూరు మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు (55) సోమవారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో గుండెపోటుతో ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారు. పెనమలూరు మండలం పోరంకిలోని నివాసం ఉంటున్న ఆయనకు ఆకస్మికంగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన స్వగ్రామం కృష్ణాజిల్లా వీరవల్లి. నలభై ఏళ్ల క్రితం పోరంకి గ్రామం వచ్చి ఇక్కడే కాల్వగట్టుపై స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. 2006లో సిపిఎం సభ్యత్వం తీసుకున్న ఆయన పార్టీ జిల్లా కమిటీ సభ్యుని స్థాయికి ఎదిగారు. పార్టీ పెనమలూరు మండల కార్యదర్శిగా తొమ్మిదేళ్లపాటు ఉన్నారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పేదల అభ్యున్నతి కోసం ఉద్యమించారు. ప్రస్తుతం సిఐటియు కష్ణాజిల్లా కమిటీ ఉపాధ్యక్షుడుగాను, మండల ప్రధాన కార్యదర్శిగానూ ఉన్నారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. త్రిమూర్తులు అంత్యక్రియలు సాయంత్రం పోరంకిలో జరిగాయి. తాడిగడప మున్సిపల్ కార్మికుల కార్మికులపై, ప్రజల సమస్యలపై ఎన్నోసార్లు ఆందోళనలు నిర్వహించారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు కార్మికులను సన్నద్ధం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, కానూరు కొత్త ఆటోనగర్‌లోని కంపెనీల యజమానులకు, బ్యాంకులకు సమ్మె నోటీసులు అందజేశారు. పలు ర్యాలీలు నిర్వహించారు. ముఖ్యంగా తాడిగడప మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడే నేతగా గుర్తింపు పొందారు.

పలువురు నేతల నివాళి

ఉప్పాడు త్రిమూర్తులు భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, చిగురుపాటి బాబురావు, మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.వి.లక్ష్మణస్వామి, (మిగతా 2లో)

సముద్రంలో వేటకు వెళ్లిన

ఇద్దరు మత్స్యకారులు దుర్మరణం

- ఒకరికి గాయాలు
- సురక్షితంగా బయటపడిన ముగ్గురు
- వేట నిషేధం ముగిసిన మొదటి రోజే ఘటన

ప్రజాశక్తి-నాగాయలంక : సముద్రంలో వేట నిషేధం ముగియగానే చేపలవేటకు వెళ్లిన కృష్ణాజిల్లా నాగాయలంక మండలం గుల్లలమోద గ్రామానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మత్స్య శాఖ ఏడీ ఆర్ ప్రతిభ కథనం ప్రకారం... సముద్రంలో చేపలవేట నిషేధం ఈనెల 14వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం గుల్లలమోద గ్రామానికి చెందిన నాగిడి వెంకటేశ్వరరావుకు చెందిన కె3-ఎంఒ-89 నంబరు గల బోటులో నాగిడి వెంకటేశ్వరరావుతోపాటు నాగిడి రాము (25), విశ్వనాధపల్లి సత్యనారాయణ, సంగమేశ్వరం గ్రామానికి చెందిన తమ్ము పోతురాజు (65), విశ్వనాధపల్లి నాగరాజు, విశ్వనాధపల్లి స్వామేరు గుల్లలమోద గ్రామం నుంచి కోనసీమలోని అంతర్వేది సాగర సంగమం ప్రాంతంలో సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. సోమవారం ఉదయం అక్కడ వాతావరణం మారి బలమైన గాలులు వీయడంతో ఆబోటు సముద్రంలో తిరగబడి మునిగిపోయింది. దీంతో గుల్లలమోదకు చెందిన నాగిడి రాము(25), సంగమేశ్వరం గ్రామానికి చెందిన తమ్ము పోతురాజు మరణించారు. గుల్లలమోదకు చెందిన నాగిడి వెంకటేశ్వరరావు గాయపడ్డారు. విశ్వనాధపల్లి నాగరాజు, విశ్వనాధపల్లి స్వామేరు, విశ్వనాధపల్లి సత్యనారాయణ సురక్షితంగా ఒడ్డుకు చేరారు. 61 రోజుల తర్వాత మొదటి రోజున సముద్రంలో వేటకి వెళ్లి ఇద్దరు మత్స్యకారులు చనిపోవటం పట్ల మత్స్యకార నేతలు సంతాపం తెలిపారు.

ఎంఎల్ఎ బుద్ధప్రసాద్ సంతాపం

అవనిగడ్డ: బోటు ప్రమాదంలో మత్స్యకారులు మృతిచెందడం బాధాకరమని (మిగతా 2లో)

చైర్మన్, వైస్ చైర్మన్లకు ఎన్నిక పత్రాలను అందజేస్తున్న ప్రిసైడింగ్ అధికారి చైతన్య

కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కైవసం

చైర్మన్‌గా చిట్టిబాబు, వైస్ చైర్మన్లుగా శ్రీలక్ష్మి, శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఎట్టకేలకు కొండపల్లి మున్సిపాలిటీని మూడున్నర సంవత్సరాల తరువాత టిడిపి కైవసం చేసుకుంది. విజయవాడ ఆర్డీవో, ప్రిసైడింగ్ అధికారి కావూరి చైతన్య ఫలితాలు ప్రకటించిన అనంతరం కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్‌గా చెన్నుబోయిన చిట్టిబాబు, మొదటి వైస్ ఛైర్మన్‌గా కరిమికొండ శ్రీలక్ష్మి, రెండో వైస్ ఛైర్మన్‌గా చుట్టుకుదురు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సభ్యుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఇందులో భారీ బందోబస్తు మధ్య ఇరు పక్షాల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో సీల్డ్ కవర్‌ను తెరిచారు. కోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్లో ఉన్న ప్రకారం ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. ఎంపికేశినేని నాని ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లుతుందో లేదో తేల్చకుండా ఫలితం ప్రకటించడంపై వైసిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. 24 గంటలు సమయం ఇచ్చి. కోర్టుకు వెళ్లే అవకాశం ఇవ్వాలని అప్పటి వరకు ఫలితం ప్రకటించొద్దని, హైకోర్టు (మిగతా 2లో)

నేటి నుండి 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణా జిల్లాలో ఈ నెల 17వ తేదీ మంగళవారం నుండి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారానికి రెండు రోజులు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులతో క్షేత్ర సందర్శన, చర్చాగోష్టి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి మంగళ, బుధవారాలు ముందస్తుగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలను సందర్శిస్తారని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనుసరించాల్సిన నూతన పద్ధతులను ఆయా శాఖల అధికారులు రైతులకు తెలియజేస్తారని చెప్పారు. అలాగే రైతులకు కావాల్సిన సాంకేతికపరమైన సలహాలను అక్కడికక్కడే శాస్త్రవేత్తలు, అధికారులు తెలియజేస్తారన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను లబ్దిదారులకు తెలియజేయడం, అలాగే అర్హులైన లబ్దిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఖరీఫ్, రబీ పంట కాలాల్లో నెలకు ఎనిమిది రోజులు, రోజుకు రెండు గ్రామాలు చొప్పున నాలుగు నెలలు ఖరీఫ్, మరో నాలుగు నెలలు రబీ మొత్తం 390 రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ధర్నాలో సిఐటియు, యూనియన్ నేతలు శ్రీనివాస్, గజలక్ష్మి

సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

విజయవాడ : అంగన్వాడీ వర్కర్స్ పిల్లలకు తల్లికి వందనం, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, రిటైరైన వారికి పెన్షన్ తదితర సంక్షేమ పథకాలు అమలుచేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి హెచ్.శ్రీనివాస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు టి.గజలక్ష్మి డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సోమవారం విజయవాడ సమీపంలోని కానూరులోని విజయవాడ రూరల్, అర్బన్ ప్రాజెక్టుల కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాజెక్టుల ఐసిడిఎస్ సిడిపిఓ జోత్స్న, భానుమతిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, గజలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీలంతా పేద కుటుంబాలకు చెందినవారే, పేద గర్భిణీ, బాలింతలకు, చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెరగలేదన్నారు. అంగన్వాడీలకు (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కైవసం

ఆదేశాల మేరకే ఎన్నిక జరగాలని, తమ అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకుని ఎన్నిక వాయిదా వేయాలని వైసిపి కౌన్సిలర్లు గుంజ శ్రీనివాస్, జోగి రాము కోరారు. తొమ్మిదో తేదీ సమావేశం నోటీసు ఇచ్చి వారం రోజులకు వాయిదా వేయడంపై వైసిపి కౌన్సిలర్ మొగిలి దయాసాగర్ అనుమానం వ్యక్తం చేశారు. అయితే 16 ఓట్లు వచ్చిన 25వ వార్డు కౌన్సిలర్ చెన్నుబోయిన చిట్టిబాబు చైర్మన్‌గా, 16 ఓట్లు వచ్చిన పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ కరిమికొండ శ్రీలక్ష్మి వైస్ చైర్‌పర్సన్-1గా, 16 ఓట్లు వచ్చిన 29వ వార్డు చుట్టుకుదురు శ్రీనివాసరావును వైస్ చైర్మన్-2గా అధికారి ప్రకటించారు.

ఇది ప్రజా విజయం : ఎంఎల్‌ఎ వసంత

కొండపల్లి మున్సిపాలిటీని టిడిపి కైవసం చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజా విజయం అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారి ఎన్నికల ఫలితాలు ప్రకటించారన్నారు. దీన్ని కూడా ప్రతిపక్ష సభ్యులు అడ్డుకుని ఎన్నిక ప్రకటన వాయిదా వేయాలని కోరడం వారి అవివేకమన్నారు. ఒకవేళ కోర్టు మళ్లీ ఎన్నికలు నిర్వహించమని ఆదేశిస్తే దానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిడిపి సభ్యులు మున్సిపల్ కార్యాలయం నుంచి చి గొల్లపూడి టిడిపి (ఎమ్మెల్యే వసంత) కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

ఇద్దరు మత్స్యకారులు దుర్మరణం

అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మత్స్యకారుల మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులు సహాయక చర్యలు వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

సంక్షేమ పథకాలు, తల్లికి వందనం అమలుచేస్తామని ప్రభుత్వం జీవో ఇచ్చిందని, కానీ పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలను వర్తింపజేయడం లేదని అన్నారు. అంగన్వాడీ వర్కర్లకు రూ.11,500, హెల్పర్, మినీ వర్కర్లకు రూ.7 వేలు మాత్రమే గౌరవవేతనం ఇస్తున్నారని అన్నారు. కానీ అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదైనందున సంక్షేమ పథకాలను అమలు చేయడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, విజయవాడ తూర్పు సిటీ నాయకులు ఎన్ నాగేశ్వరరావు, వి.వి.రాజు, యూనియన్ నాయకులు, ప్రాజెక్ట్ లీడర్లు ఎల్లారాణి, సులోచన, సామ్రాజ్యం, కళ్యాణి, రమాదేవి, చైతన్య, నాగలక్ష్మి, పాల్గొన్నారు.

త్రిమూర్తులు ఆకస్మిక మృతి

శీలం నారాయణరావు, శివనాగేంద్రం, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా నాయకులు ఆర్‌సిపి రెడ్డి, ఎంబివికె బాధ్యులు కె.స్వరూపరాణి తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ త్రిమూర్తులు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి, కార్మికోద్యమానికి తీరనిలోటన్నారు. పేదల తరపున అవిశ్రాంతంగా ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. అక్కడ జరిగిన సంస్మరణ సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడారు. ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, పెనమలూరు, కంకిపాడు, గన్నవరం మండలాల కార్యదర్శులు షేక్ ఖాసీం, టి.నరేష్, మల్లంపల్లి ఆంజనేయులు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఎపిఎస్ ఆర్‌టిసి పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అమరయ్య శాస్త్రి, పార్టీ, సిఐటియు శ్రేణులు, అభిమానులు, సానుభూతిపరులు, మున్సిపల్, భవన నిర్మాణ, ఆటో కార్మికులు, ఆర్‌టిసి రిటైర్డు ఉద్యోగులు తదితరులు వందలాది మంది ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యాన జరిగిన సంస్మరణ సభలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. టిడిపి తాడిగడప పట్టణ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకర్, టిడిపి యువ నాయకులు బోడె వెంకట్రామ్, తాడిగడప మాజీ ఉపసర్పంచి చంటి, సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, అడ్డాడ ప్రసాద్, మున్నంగి నరసింహారావు, బాలస్వామి తదితరులు త్రిమూర్తులు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

త్రిమూర్తులు సంతాప సభ

గుడివాడ : ఉప్పాడ త్రిమూర్తులు ఆకస్మిక మృతి కార్మికోద్యమానికి తీరనిలోటని సిపిఎం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి అన్నారు. గుడివాడలోని సిపిఎం కార్యాలయంలో త్రిమూర్తులు సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పి.రజని, లంకా సురేంద్ర, ఎస్.నమరం, ఎస్. నాగేంద్ర, కొమ్ముల సురేష్ పాల్గొన్నారు.

కౌలు రైతుల సంఘం సంతాపం

ఉప్పాడ త్రిమూర్తులు మృతికి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం తెలిపింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు.

సిపిఎం నేతలు వై.వెంకటేశ్వరరావు, వై.నరసింహారావు, బాబూరావు నివాళి

ప్రజాశక్తి-మొవ్వ: త్రిమూర్తులు భౌతికకాయాన్ని మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు సందర్శించి నివాళులర్పించారు. అలాగే సిపిఎం నాయకులు మద్దుల బసవరావు, ఉప్పాల వెంకటాద్రి, కొడాలి కరుణాకరరావు, బత్తిన రామచంద్రరావు, కాకి రాజశేఖర్, చేబ్రోలు బసవపూర్ణ, తప్పెట లాజర్ సంతాపం తెలిపారు.

సంతాప సభలో మాట్లాడుతున్న వి.ఉమామహేశ్వరరావు

మాట్లాడుతున్న పిఎన్‌ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్

LOSS OF PASSPORT

I ASURI KALYAN CHAKRAVARTHI S/o.ASURI KONDA BABU age 22 years,residing at D.No.42-2/1-175, 3 rd floor,Flot No.C1, DRWA-330, Devinagar, Ramakrishna puram, Vijayawada, NTR District,Andhra Pradesh-520003,India.

I lost my Original **PASSPORT NO.X6740541** on 01-06-2025 while taking xerox copies at Devinagar under Ajithsingnagar police station limits.So if anyone finds it please inform me to the above address (or) Ph:**7386850822**

CHANGE OF NAME

I. **SHAIK ABDUL RAHEEM** (Old Name) S/o. **SHAIK BASHA**, resident of D.No. 3-84/2, Mylavaram Village, Mylavaram Mandal, NTR Dist.,. I have change my name as **SHAIK ABDUL RAHIM** (New Name). Hereafter my name is knon as **SHAIK ABDUL RAHIM** (New Name).

BEFORE THE HON`BLE DEPTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ELURU, ELURU DIST
A.A.C.F.No. 176/2024

Between:
Margadarsi Chit Fund Pvt Limited,
Rep. By It`s Foreman cum Sr. Manager
Labbipet Branch, Vijayawada - 10
.....Petitioner/Disputant
And
Mrs. Vagvala Rajya Lakshmi & Others
.....Respondents/Opponents
Op2: Bondu Revanth,
S/o B. Sambasiva Rao, Flat No: 202,
Ridge Granduer, Gurunanak Colony Road,
Road No.2, C.T.O Colony,
Vijayawada -520008

పై నెంబరు దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకొనేందుకు గాను, మీ పై దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీరు అపోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-06-2025 న తేదీకి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం గం. 10-30 నిలకు** మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్ మెన్/సీనియర్ మేనేజర్
డిస్ట్రిబ్యూటెంట్ కంపెనీ, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా

THE B.S.N.L. EMPLOYEES MUTUALLY AIDED CO-OPERATIVE CREDIT SOCIETY LTD.
Vijayawada. Regd No. AMC/KNA/DCO/99/3
ANNUAL GENERAL BODY MEETING NOTICE

The Annual General Body Meeting of The B.S.N.L. Employees Mutually Aided Co-Op Credit Society Ltd., Vijayawada. Reg. No : AMC/KNA/DCO/99/3 is scheduled to be held on 06-07-2025, (Sunday) at 10.30 AM in the premises of B.S.N.L, Bhavan Compound, Chuttugunta, Vijayawada.

Hence all the members of the society are requested to attend the meeting without fail.

AGENDA

Subject.1 : To approve and adopt the Auditors report for 2024-25
Subject.2 : To approve the Budget estimates for the year 2025-26
Subject.3 : To distribute the Surplus earned for the year 2024-25
Subject.4 : Any other proposal with the approval of chairperson.
with due approval of Board of Directors

Vijayawada — **(Sd/-) V. Ravi Kumar**
Date : 16-6-2025 — **Chairperson**

ప్రజాశక్తి ఉద్యోగి రామారావు కుమారుడు సందీప్ మృతి

ప్రజాశక్తి-విజయవాడ

తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయంలో మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తున్న మల్లవరపు రామారావు కుమారుడు సందీప్ (27) సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆటోనగర్ (పటమట) ఎస్‌ఐ దుర్గాదేవి కథనం ప్రకారం... విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు సాయినగర్‌లో నివాసం ఉంటున్న సందీప్ మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో ఉరికి వేలాడుతూ కనిపించాడు. సందీప్‌కు, ఆయన భార్య లావణ్యకు మధ్య ఉన్న కలహాల నేపథ్యంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఏడాది వయస్సు ఉన్న బాబు ఉన్నాడు. లావణ్యకు గతంలోనే మరో వ్యక్తితో వివాహం జరిగింది. వారికి తొమ్మిదేళ్ల కుమార్తె ఉంది. ఆమె కూడా సందీప్; లావణ్య వద్దే ఉంటోంది. పోలీసులు 174 సిఆర్‌పిసి సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సందీప్ మృతిపై తండ్రి అనుమానం

సందీప్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని ఆయన తండ్రి రామారావు చెబుతున్నారు. మెడపైన, చేతికి, గాయాలున్నట్లు తెలిపారు. తన కుమారుడు ఉరివేసుకుని మరణించేంత పిరికివాడు కాదన్నారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలని కోరారు.

ఎడిటర్, సిజిఎం సంతాపం

సందీప్ మృతికి ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ వైఅచ్యుతరావు, జనరల్ మేనేజర్లు తోడరమల్లు, ఓ.శ్రీనివాస్, వై.తిరుపాల్ రెడ్డి, కె.హరికిషోర్, పిడిపిపి మేనేజర్ సురేష్‌రాజు, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, రామవరప్పాడు ఏరియా నాయకులు వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి సిబ్బంది సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. రామారావును ఓదార్చారు.

IN THE COURT OF THE CHIEF JUDICIAL MAGISTRATE, AT VIJAYAWADA
CC.No. 2978/ 2023

Between:
Potti Venkateswarlu ... Complainant
And
Mantina Ramesh ... Accused.
To
Mantina Ramesh, S/o.Rambabu,
C/o. Sri Hemambica Jewellers,
#14-42-48, Uma Maheswara Complex,
Shop No. 04, Sivalayam Street,
Vijayawada- 520 001.

Please take summon that the above-named Complainant filed the Complaint against you U/s. 138 of N I Act and the Hon'ble Court was pleased to issue summon under substitute service to you for your appearance and the matter is posted to 17-07-2025 for your appearance.

Therefore, you are hereby required to appear before the Hon'ble Court on 17-07-2025 at 10.30 A.M., in-person, otherwise the matter will be heard and decide in your absence.

// BY ORDER OF THE HON'BLE COURT,
DT.10-04-2025 //

A. Paramkusam, Advocate
#14-46-45, 2nd Line, R.R. Nagar,
Vijayawada, **Tenali, Guntur District.**
Dt:07-06-2025 **Cell No. 92973 59222**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ- ప్రొక్యూర్మెంట్ షార్ట్ నోటీసు నెం.8(1)/టి.ఓ/2025-26 **ది.16.06.2025**

2025-26 సంవత్సరమునకు రహదారులు మరమత్తుల నిమిత్తం మొత్తము 1 పనికి గాను అంచనా విలువ రూ. 40.00 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది.

టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ చేసుకొనుటకు	:	ది. 17.06.2025 సాయంత్రం 3.00 గం. ల నుండి
టెండర్లు అప్ లోడ్ చెసుకొనుటకు చివరి తేది	:	20.06.2025 సాయంత్రం 3.00 గం. ల వరకు
టెండర్లు స్వీకరించుటకు	:	20.06.2025 సాయంత్రం 3.30 గం. ల వరకు
టెండర్లు తెరుచుటకు	:	20.06.2025 సాయంత్రం 4.00 గం. ల నుండి

మరింత సమాచారము నిమిత్తము కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ.) శాఖ మచిలీపట్నం వారి వద్ద మరియు ఇ-ప్రొక్యూర్మెంట్ www.'e'procurement.gov.in నుండి పొందవచ్చును
ఫోన్ నెం. 08672-252500.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ.) శాఖ
మచిలీపట్నం.

'మీకోసం'లో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులకు తల్లికి వందనం ప్రభుత్వ పథకాన్ని అమలు చేయాలని ఏపీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మచిలీ పట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మీ కోసంలో జిల్లా అధికారులకు వినతి పత్రం అందించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బూర.సుబ్రమణ్యం, యూనియన్ నాయకులు ఎర్రం శెట్టి విజయ సంతోష్‌రావు, రెడ్డి నాగబాబు కడవకొల్లు శ్రీనివాసరావు, తాడిశెట్టి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలి

అంగన్వాడి పిల్లలకు తల్లికి వందనం, సంక్షేమ పథాకాలు అమలు చేయాలని, రేషన్ కార్డులివ్వాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ కృష్ణాజిల్లా కమిటీ ఆద్వర్యంలో కలెక్టర్ డి కె బాలాజీని కలసి వినతి పత్రం అందజేశారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి, సంఘ జిల్లా అధ్యక్షురాలు ఎం.నాంచారమ్మ, ఎస్.విజయ లక్ష్మీ, వి.లక్ష్మీ, టి.సుజాత, టి.శివ కుమారిలు పాల్గొన్నారు.

ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయాలి

జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటి ఇంటికి కుళాయి ఏర్పాటు చేయాలని కోడూరు మండలం వేట పాలెం గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మూడు వందల కుటుంబాలు ఆరు వందల మంది జనాబా నివసిస్తున్నామని, ఇంతమందికి కేవలం నాలుగు పంపులు మాత్రమే ఉన్నాయని దీనివల్ల ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నాముున్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ ఎంపిటీసీ బాలయ్య, పంచాయతీ వార్డు మెంబర్ రాంబాబు, ఉన్నారు.

డ్రైనేజీల్లో పూడికలు తీయాలని వినతి

జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందని కాబట్టి వెంటనే డ్రైనేజ్ పూడిక తీతలు వెంటనే తీయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆద్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణా జిల్లా పరిధిలోని బుడమేరు చంద్రయ్య డ్రెయిన్, అయినంపూడి డ్రైన్, గుడ్లవల్లేరు డ్రైవ్, నాగేశ్వరరావు పేట డ్రైన్, ఎండపల్లి డ్రైన్, కొత్తపల్లి డ్రైన్ మలపరాజు గూడెం మీదుగా తుమ్మిడి డ్రైన్ లో కలుస్తుందని, అయినంపూడి డ్రైవ్ ఇరాలి డ్రైన్, పాలకాయ తిప్ప కరకట్ట దగ్గర అవుట్ఫాల్ స్లూయిజ్ షట్టర్లు పునరుద్ధరించాలని, ఇతర మేజర్ మైనరు డ్రైన్లకు పూడికలు తీయించాలని డిమాండ్ చేశారు. వినతి అందించిన వారిలో సంఘ నాయకులు ఎల్.అజయ్ గోష్, ఈడే.రామరావు లు ఉన్నారు.

ఆటోనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోనగర్ లో ఉన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ బాలాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు టి. లక్ష్మణరావు, అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు బొబ్బర పల్లి ఆంజనేయులు, ఎస్ ఎం మొహిద్దిన్ భాష, నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మునిసిపల్ వర్కర్లు

వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

డ్రైనేజీల్లో పూడికలు తీయాలని వినతిని అందిస్తున్న దృశ్యం

కృష్ణానదిలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన ఫణీ కుమార్ (25) ఆదివారం మధ్యాహ్నం కృష్ణా నదిలో ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న ముంటనాల ఎస్సై ప్రతాప్ రెడ్డి ప్రత్యేక బందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి 24 గంటల గాలింపు తర్వాత సోమవారం ఫణీ కుమార్ మృతదేహం వెలికి తీశారు. ఒక్కగానొక్క కొడుకు కళ్ల ముందే విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఫణీ కుమార్ స్వతహాగా ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయన మతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. స్నేహితులు, గ్రామస్తులు ఆయన మృతదేహాన్ని చూసి శోకసంద్రంలో మునిగిపోయారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - గుడివాడ : అక్రమంగా తరలి స్తున్న 1700 కేజీల రేషన్ బియ్యంతో ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు గుడివాడ తాలూకా ఎస్ఐ ఎన్ చంటిబాబు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం సమీపంలో బైపాస్ రోడ్ వద్ద పిడిఎస్ రైస్ అక్రమ రవాణా గూర్చి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు మధ్యవర్తుల సమక్షంలో వాహన తనిఖీ చేపట్టి మినీ వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 34 బస్తాల్లో ఉన్న 1700 కేజీల రేషన్ బియ్యంను సదరు వాహనాన్ని సీజ్ చేసి పామర్రు గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ యండమూరి సీతారాముడు, లోడ్ చేసే సహాయకుడు గుడివాడ కొత్తపేటకు చెందిన పెద్ది రామచంద్రరావు అను వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈమేరకు అక్రమ రేషన్ బియ్యం కొనుగోలు దారుడు పెద్ది అర్జునరావును అరెస్ట్ చేయవలసి ఉందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంటిబాబు తెలిపారు.

విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

స్మార్ట్‌మీటర్లను నిలుపుదల చేయాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : స్మార్ట్ మీటర్‌లను వెంటనే రద్దు చేసి పాత మీటర్లు ఇవ్వాలని కోరుతూ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద బసవ అరుణ అధ్వర్యలో పలు ప్రజా సంఘాలు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నూరున్నిసా, బొబ్బేపల్లి నాగవణి, మూడెడ్ల ఉమ, బొత్స లక్ష్మీ, బి.వి.రమణ, ఉత్తర లక్ష్మీ శ్రీనివాసరావు, అవిర్నేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నీరు విడుదల

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు లాకులు వద్ద ఖరీఫ్-2025 పంటకు నీటిని సోమవారం విడుదల చేశారు. పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కుమారుడు బోడే వెంకట్ రామ్, సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ, కంకిపాడు మండల టిడిపి అధ్యక్షులు సూదిమల రవీంద్ర, మాజీ ఎంపీపీ రాజా, ఇరిగేషన్ ఏఈ నాగ బాబు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో 3.50 లక్షల మొక్కలను నాటేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో మొక్కల పెంపకంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో 2.51 లక్షల మొక్కలు నాటామన్నారు.. వాటన్నిటిని సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇంకను 3.50 లక్షల మొక్కలను వివిధ పాఠశాలలు, వసతి గహాలు, పట్టణ గ్రామపంచాయతీలలో నాటేందుకు కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలన్నారు. ఏ ఏ మొక్కలు ఎంత మేరకు ఏ తేదీలలో ఎక్కడ నాటుతున్నారో వాటి వివరాలు అందులో పొందుపరచాలన్నారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లో మొక్కలు నాటేందుకు డిఈఓ సమన్వయం చేసుకోవాలన్నారు. ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రంలో మొక్కలు నాటేందుకు జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయం చేసుకోవాలన్నారు. అలాగే ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ తో సంప్రదించి వారికి కావలసిన మొక్కల గురించి డ్వామా పీడీ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శివప్రసాద్, డిఎఫ్ఓ సునీత, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిపిఓ జే అరుణ, డి ఈ ఓ పివిజే రామారావు, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు పాల్గొన్నారు.

విద్యార్థినులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్‌లో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులతో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థిలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి సోమవారం నగదు బహుమతులు అందజేశారు. ఆ పాఠశాలలో 25 సంవత్సరాలు పాటు ప్రధానోపాధ్యా యులుగా పనిచేసిన ముక్తి నూతులపాటి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బహుమతులను అందజేశారు. మొదటి మూడు స్థానాలు సాధించిన వక్కలగడ్డ మౌనిక, హర్షిత, అరుణ, వలే రమ్య లకు వరసగా 3వేలు, 2వేలు ,వేయిరూపాయలు తోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల కుమారుడు ఎం ఉదయ భాస్కరరావు, పూర్వ విద్యార్థి భాగవతుల చలం, ప్రధానోపాధ్యాయురాలు అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు బహుమతులు అందిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న గుడివాడ డిఎస్‌పి ధీరజ్ వినీల్

కార్మికులకు విద్యుత్‌పై అవగాహన కల్పించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని ఆక్వా సాగు చేసే ప్రతిఒక్క రైతు వారి వద్ద కూలి పని చేసే వారిపై శ్రద్ధ తప్పనిసరిగా చూపించి వారికి విద్యుత్‌పై అవగహన కల్పించాలని గుడివాడ డిఎస్‌పి ధీరజ్ వినీల్ అన్నారు. సోమవారం మండలంలోని కొండపల్లి కన్వెన్షన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆక్వా రైతులు తమ చెరువుపై పనిచేసే ప్రతిఒక్కరి బాధ్యతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చెరువుపై కరెంటు వైర్ల పై అవగాహన కల్పించాలని, వారికి తప్పనిసరిగా లెదర్ బ్లౌజులు, సేఫ్టీ జాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రతిక్షణం సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఏదైనా అనుకోని సందర్భాలలో చెరువుపై మంటలు చెలరేగితే వాటిని ఎలా అదుపు చేసుకోవాలి అనే దానిపై పూర్తి అవగాహన వారికి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సోమేశ్వరరావు, నందివాడ ఎస్సై కుడిపూడి శ్రీనివాస్, ఫైర్ స్టేషన్ సిబ్బంది, ఎలక్ట్రికల్ ఎడి తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓకు సత్కారం

ప్రజాశకి- మొవ్వ : మొవ్వ ఎంపీడీవో జే విమాదేవి పెదపారుపూడి మండలంకు బదిలీ అవ్వడంతో సోమవారం అభినందన నిర్వహించి వీడ్కోలు పలికారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అభినందన సభలో ఎంపీపీ కొండేటి ఇందిర చందు దంపతులు ఆమెను శాలువాతో సత్కరించారు. అలాగే మండల పరిషత్ సిబ్బంది నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఏవో ఎం శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ చిందా శ్రీనివాసరాజు, జూనియర్ అసిస్టెంట్ చింతారామ్మూర్తి పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిషత్ ఇంజనీరింగ్ అధికారులు, మండలంలోని 21 గ్రామాల మేజర్ మైనర్ పంచాయతీ కార్యదర్శులు ఆమెను శాలువాలతో పుష్పగుచ్చాలతో సత్కరించారు.

అధికారులతో మాట్లాడుతున్న ఇఒ

దుర్గగుడి భద్రతలో రాజీపడొద్దు : ఇఒ శీనానాయక్

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థాన భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకుండా విధులు నిర్వర్తించాలని స్పెషల్ ప్రొటెక్షన్ పోలీస్ సిబ్బందిని దేవస్థానం ఇఒ వి.కె.శీనానాయక్ కోరారు. సోమవారం దేవస్థానంలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన కొత్త బ్యాచ్ స్పెషల్ ప్రొటెక్షన్ పోలీస్ సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. ఇంద్రకీలాద్రి ప్రధాన ఆలయం, ఆభరణాల స్ట్రాంగ్ రూమ్‌లతో పాటు ప్రాముఖ్యం గల ప్రదేశాల్లో భద్రత పెంచాలనే ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. విధుల్లో ఉన్నప్పుడు మొబైల్ ఫోన్ వాడకం నిషేధమని, సూపర్ వైజర్ వద్ద అత్యవసరపరిస్థితి నిమిత్తం మొబైల్ అనుమతించబడుతుందని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో భాగంగా యాత్రికులతో గౌరవంగా, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమావేశంలో ఎస్‌పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌ఒసి అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అనారోగ్యంతో బాధపడుతున్న రాములమ్మకు సోమవారం ఎంఎల్‌ఎ తాతయ్య రూ.1 లక్ష ఎల్‌ఒసి పత్రాన్ని వైద్యం నిమిత్తం అందజేశారు. పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన బెజవాడ రాములమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో చికిత్స నిమిత్తం ఈ సిఎం సహాయ నిధి నుంచి ఎంఎల్‌ఎ చొరవతో మంజూరు చేయించారు. ఈ మేరకు బాధితురాలికి ఎంఎల్‌ఎ చెక్కును అందజేశారు.

72 అడుగుల గణపతి విగ్రహానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పర్యావరణహితం కాంక్షిస్తూ 72 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు డూండీ గణేష్ సేవా సమితి అధ్యక్షులు, ఎపి ఆర్యవైశ్య సంక్షేమ సంఘ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ వెల్లడించారు. సోమవారం డూండి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ సమీపంలోని లేబర్ కాలనీ క్రీడా మైదానంలో 72 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ తనయుడు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, పలువురు కార్పొరేటర్లు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డూండి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మట్టి గణపతులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 27 గణేష్ చతుర్థి నాటికి ఎకో ఫ్రెండ్లీ గణపతి తీర్చిదిద్ది ప్రజల సందర్శనార్థం అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. వినాయక చవితి ఉత్సవాల్లో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. త్వరలో పెద్దల సమక్షంలో ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డూండి గణేష్ సేవా సమితి కమిటీ ప్రతినిధులు, వర్తక, వాణిజ్య రంగాల ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

నాల్గో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎపి ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో కీలకమైన నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎపి ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్‌లోని ఎన్జీజీవో హోమ్‌లో జరిగిన నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘం కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగులు సంఘం జెఎసికి నాలుగో స్తంభం వంటి వారని పేర్కొన్నారు. ఉన్నత స్థాయి ఉద్యోగులకు పెద్దగా ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. సాధారణంగా నాల్గో తరగతి ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏ సమయంలోనైనా సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 5వేలకు పైగా ఖాళీగా ఉన్న నాల్గో తరగతి ఉద్యోగుల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు

విద్యాసాగర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రావలసిన ప్రయోజనాలను వీలైనంత త్వరగా అందించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యాసాగర్‌కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం సహాధ్యక్షులు వి.ఎస్.సాయిరామ్, ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరాయుడు, ఏపీఎన్జీజీవో రాష్ట్ర సంఘం కోశాధికారి రంగారావు, జిల్లా అధ్యక్షులు డి.ఎస్.ఎన్.రెడ్డి, కార్యదర్శి రమేష్, సిటీ అధ్యక్షులు సిహెచ్.సివివి ప్రసాద్ తదితరులతో సహా రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

డివిజన్లలో కార్యకలాపాలపై ఎంఎల్‌ఎ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సూపర్‌సిక్స్ హామీలో పేర్కొన్న ప్రధానమైన హామీలన్నింటిని అమలు చేసినట్లు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 3, 8,15,16 డివిజన్‌ల ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. గద్దె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కుటుంబ సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌ఛార్జ్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు చాలా కీలకమని అన్నారు. అందరి ఏకాభిప్రాయంతో ప్రతి డివిజన్‌లో 10 మందితో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కమిటీ ఏర్పాటు సమయంలో కూడా సామాజిక సమీకరణ ఆధారంగానే కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిశీలకుడు వెలగపూడి శంకరబాబు మాట్లాడుతూ డివిజన్లలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీల జాబితాను తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో అందచేయాలని, ఆ జాబితాను తాము రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపి అనుమతి పొందిన తర్వాతే ప్రకటన చేస్తామని అన్నారు. డివిజన్ కమిటీల ఎన్నికల ప్రక్రియ పరిశీలకుడు ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండా ప్రవీణ్, పార్టీ సీనియర్ నాయకులు సిద్దెం నాగేంద్రరెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, తాడి బాబూరావు, జాస్తి లక్ష్మిపతి, రత్నం రమేష్, డివిజన్లలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపిని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దస్త్రాల దశలో ఉన్న జగ్గయ్యపేటకు సబ్ కోర్ట్, పెనుగంచిప్రోలు సివిల్ జ్యూరిస్ డిక్షన్ మంజూరు చేసే అంశాలపై త్వరితగతిన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు కోరారు. పశ్చిమ కృష్ణాలో ప్రధాన పట్టణమైన జగ్గయ్యపేటలో సబ్ కోర్ట్ లేని కారణంగా పెనుగంచిప్రోలు సివిల్ జ్యూరీస్ డిక్షన్ జగ్గయ్యపేటకు అనుసంధానం కాకపోవడం వల్ల న్యాయవాదులు, కక్షిదారులు అనేక వ్యయ, ప్రయాసలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని జగ్గయ్యపేటకు సబ్‌కోర్ట్‌ను, పెనుగంచిప్రోలు సివిల్ జూరీస్ డిక్షన్ మంజూరు చేయాలని గతంలో కూడా హైకోర్టు, జిల్లా కోర్ట్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతురాజు, సెక్రటరీ సుధాకర్, బార్ సభ్యులు అరవింద్ పాల్గొన్నారు.

పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసియున్న తిరుపతమ్మ తల్లి అమ్మవారి దర్శనానికి యాత్రికులు పోటెత్తారు. పలు శుభకార్యాలు నిర్వహించడంతో వారి దర్శనానికి కృష్ణ గుంటూరు నల్గొండ సూర్యాపేట ఖమ్మం, తదితర ప్రాంతాల నుంచి యాత్రికులు తరలివచ్చారు.

తల్లికి వందనం నిబంధనలు సడలించాలి

తిరువూరులో ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : తల్లికి వందనంలో నిబంధనలు సడలించాలని కోరుతూ పలుచోట్ల జిల్లా వ్యాప్తంగా వినతిపత్రాలు అందజేశారు. విజయవాడ రూరల్, అర్బన్ ప్రాజెక్టులు ఐ.సి.డి.ఎస్ సిడిపిఒ జోత్స్న, భానుమతికు సిఐటియు, యూనియన్ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సి. హెచ్ శ్రీనివాస్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు టి.గజలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు, విజయవాడ తూర్పు సిటీ సిఐటియు నాయకులు ఎన్ నాగేశ్వరరావు, వి.వి రాజు, అంగన్వాడి వర్కర్స్ (అండ్) హెల్పర్స్ యూనియన్ నాయకులు, ప్రాజెక్ట్ లీడర్లు ఎల్లారాణి, సులోచన, సామ్రాజ్యం, కళ్యాణి,రమాదేవి, చైతన్య, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎన్‌ఎంఆర్ కార్మికులకు షరతులు లేకుండా తల్లికి వందనం అమలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు సోమవారం ధర్నా అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు

కానూరులో ఆందోళన చేస్తున్న దృశ్యం

మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, జిఒ ఎంఎస్ నెంబరు 36 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలు తీరుస్తూ ప్రజారోగ్యం, పర్యావరణాన్ని కాపాడటంలో ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎన్‌ఎంఆర్ కార్మికులు విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తే కొంత ఉపశమనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి, యూనియన్ నాయకులు మోదుగు సురేష్, మారిపోగు నాగరాజు, వెంకటేశ్వరావు, వాసు, గోపి, శ్రీను, బాజీ, రఫీ, రమణ, మోహన్ రావు, శ్రీను తదిత ర కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం వినతి

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకంలో ఉన్న నిబంధనలు లక్షలాదిమంది తల్లులకు విద్యార్థులకు అందని పరిస్థితి ఉందని నిబంధనలు సడలించాని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ వినతిపత్రం అందజేశారు. ఈ సంద్భంగా సత్యబాబు, జిల్లా కమిటీ సభ్యులు భూపతి రమణ మాట్లాడుతూ ఇంట్లో పిల్లలందరికీ వర్తింప చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్లందరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ పరిమితి నెలకు రూ.26వేలు సవరించాలన్నారు. నివాస విస్తీర్ణం 200 గజాల వరకు మార్పు చేయాలన్నారు. రేషన్ కార్డ్ లేని వారికి కూడా అమలు చేయాలని, చిన్నపాటి ఐటీ రిటర్న్ ఉన్న వారికి కూడా అమలు చేయాలని కోరారు. 300 కరెంటు యూనిట్లు నిబంధనలను రద్దు చేయాలన్నారు. సబ్జెక్టులు ఫెయిల్ అయిన వారికి కూడా అమలు చేయాలన్నారు. హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ నిబంధన సవరించాలన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 27న 3వేల మంది ఇళ్ల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు సత్యబాబు తెలిపారు. నేటి వరకు దరఖాస్తుదారులకు తిరుగు రసీదు ఎక్నాలజీ మెంట్ వ్యక్తిగతంగా ప్రజలకు అందించలేదన్నారు. దరఖాస్తుల పరిశీలన కూడా చేయలేదని ఆ సమస్యపై కూడా కలెక్టర్‌కు విన్నవించామన్నారు. దరఖాస్తులను పరిశీలించి రెండు సెంట్లు ఇంటి స్థలాలివ్వాలన్నారు. టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎంయు ఇల్లు పేదలకు కేటాయించాలన్నారు. పెన్షన్లు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

విజయవాడలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సత్యబాబు, రమణ

18న పామర్రులో జాబ్‌మేళా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈ నెల 18 బుధవారం ఉదయం 9 గంటలకు పామర్రులోని ఎస్ కె ఆర్ ఆర్,జిల్లా పరిషత్ పాఠశాల ఎదురు గల ఆరేపల్లి కళ్యాణ మండపం నందులి జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బజాజ్ ఫిన్సర్వ్ లిమిటెడ్, టాటా క్యాపిటల్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసి, పేటిఎమ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి మరియు పీజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులలన్నారు. మరిన్ని వివరాలకు 8074370846, 63006 18985, 7981368429 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

పిడుగు హరిప్రసాద్‌ను కలిసిన బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి, శాసనమండలి సభ్యులు, శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్‌ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 18న మచిలీపట్నంలో జరిగే కృష్ణాజిల్లా మార్కెట్ కమిటీ సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జనసేన నాయకులు ముప్పా రాజ, ఆడపా యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు .

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : తారకరామ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక ఇండియన్ బ్యాంక్ ఎదురుగా తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహిచారు. కార్యదర్శి బచ్చు రాధాకష్ణ, సభ్యులు పిన్నమనేని వేణుగోపాలరావు, తమ్మినేని రామమోహనరావు, దండమూడి సీతారామస్వామి, కొలుసు సతీష్, కేదారి రాఘవయ్య పాల్గొన్నారు.

యోగా సాధనతో ఆరోగ్యం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బాలికలు యోగ సాధన చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత పెరుగు తుందని మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని లేడీ ఆంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 600 మంది విద్యార్థినులకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగ మాస్టర్ ముదిగొండ శాస్త్రి, ఇంటర్ మీడియట్ ప్రాంతీయ తనిఖీ అధికారి సాల్మన్ రాజు ఈ యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థినులతో భ్రమరి ప్రాణాయామం, కపాలభాతి, ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాలికలు యోగా సాధన చేయడం వలన ఋతుక్రమం సక్రమంగా జరుగుతుందన్నారు. విద్యార్థినులు ధ్యానం చేయడం వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకి శెట్టి హరినాథ్, కళ్యాణి స్పందన తదితరులు పాల్గొన్నారులేడీ ఆంప్తిల్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

18 వరకు ఉచిత యోగా శిక్షణా తరగతులు

జిల్లా ప్రజలు యోగా శిక్షణ తరగతులలో పాల్గొని ఆరోగ్యవంతులు కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏపీ యోగాసభ మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో గాంధీ నగర్ లోని ఉదయపు నడక మిత్రమండలి భవనంలో నిర్వహిస్తున్న యోగ శిక్షణ తరగతుల్లో పాల్గొని యోగ సాధన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యోగాంధ్ర టీ షర్టులను అభ్యాసకులకు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుండి 18 వ తేదీ వరకు జిల్లాలో అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో యోగా ట్రైనర్ల ద్వారా యోగా శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహిస్తామన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో యోగా గురువులు ఘంటసాల గురునాథ్ బాబు, ఆర్‌డి ప్రసాదు, అభ్యాసకులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి-గన్నవరం : రక్త దానం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని విజయవాడ ఎయిర్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ శ్రీ లక్ష్మీకాంత రెడ్డి తెలిపారు. జూన్ 14 వ తేదీ ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎయిర్పోర్ట్ అథారిటీ విజయవాడ సంయుక్తంగా ఎయిర్పోర్ట్ లో రక్త దాన శిబిరం నిర్వహించారు. లక్ష్మీకాంత్ స్వయంగా రక్తదానం చేసి స్ఫూర్తి నింపారు. రక్త దానం చేసిన వారి కి ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుతాయని, వారికి ఏ విధమైన నీరసం వుండదని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ శ్రీ బాలాజీ అన్నారు. యువకులు రక్త దానానికి ఉత్సాహంగా ముందుకు రావాలని రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ శ్రీ భవిరి శంకరనాథ్ పిలుపును ఇచ్చారు.ఈ శిబిరం లో ఇండియన్ రెడ్ క్రాస్ ట్రెజరర్ కే రామ్ బాలాజీ , ఎయిర్పోర్ట్ సెక్రటరీ శ్రీ శ్రీహరి, శ్రీనివాస్, గన్నవరం రెడ్ క్రాస్ చైర్మన్ మాధవి , విజయ కుమార్, శ్రీ ప్రభాకర చౌదరి, డాక్టర్ అంజనీ కుమార్ , హరి కష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎయిర్పోర్ట్ ఉద్యోగులు 33 మంది రక్త దానం చేశారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలం లోని పొట్టిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎంపిపి వడ్లమూడి సరోజినీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరోజినీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదుకొనే పిల్లలకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆయా తరగతుల పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, అందజేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోని బాగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తుల జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

స్వచ్ఛఓటర్ల జాబితా తయారీకి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి జిల్లాలో స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్వచ్ఛ ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్ లు,

సమస్యలు, తదితర ఎన్నికల సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి అంశాలు ఏమైనా ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారి దష్టికి తీసుకురావాలన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిమ్ లు, అభ్యంతరాల పరిష్కారం, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పులు చేర్పులు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.ప్రస్తుతం జూన్ 14 నాటికి మార్పులు, చేర్పులు చేపట్టిన అనంతరం జిల్లాలో 7,46,647 మంది పురుష ఓటర్లు, 7,94,586 మంది స్త్రీలు, 50 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 15,41,283 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ బూత్ వివరాలు తెలిపే చిరునామాలో కులాల పేర్లతో కూడిన పదాలను వాడకుండా చూడాలని, అదే విధంగా ఎన్నికలకు సంబంధించిన పత్రాలలో కొన్ని ఆంగ్ల పదాలను తెలుగు భాషకు తర్జుమా చేసే క్రమంలో సరైన పదాలను వాడాలని పలువురు రాజకీయ ప్రతినిధులు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిని కోరారు. తొలుత కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదామును పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నెలవారి తనిఖీల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పీవీ గజేంద్రరావు (బిజెపి), దిలీప్ కుమార్ (టీడీపీ), కొడాలి శర్మ (సిపిఐ(ఎం),ఎస్. బాలాజీ (బీఎస్పీపి), మచిలీపట్నం ఉత్తర మండల తహసిల్దార్ నాగభూషణం, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

30న మచిలీపట్నంలో డాక్ అదాలత్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పోస్టల్ రీజినల్ కార్యాలయం విజయవాడ రీజియన్ వారి ఉత్తర్వులు ప్రకారం మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీన తేదీన డాక్ అదాలత్ నిర్వహిం చనున్నట్లు మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి శ్రీనివాసరావు వక ప్రకటనలో తెలిపారు.తపాలా సేవలు పొందుటలో ఏమైనా ఫిర్యాదులు ఉన్నయెడల జూన్ 30 వ తేదీ ఉదయం 11 గంటలకు మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. హాజరుకావడానికి వీలు లేని వారు జూన్ 27 వ తేదీ లోపు తమ ఫిర్యాదులు లేఖ ద్వారా (కవర్ మీద డాక్ అదాలత్ అని రాసి) బి శ్రీనివాసరావు .పోస్టల్ సూపరింటెండెంట్, మచిలీపట్నం డివిజన్, మచిలీపట్నం 521001. చిరునామా కు పంపాలని కోరారు.

సమస్యలు వింటున్న ఎస్‌పి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'మీకోసం' : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యలను చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి నిర్ణీత సమయం లోపల పరిష్కారం అందించే లక్ష్యంగా 'మీకోసం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాబట్టి జిల్లాలో ప్రజలు వారు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయిన పోలీస్ శాఖ దష్టికి తీసుకు రావాలని సూచించారు. ఆ సమస్యను సంబంధిత పోలీసు అధికారులు చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి త్వరితగతిన పరి ష్కారం చూపిస్తారని తెలిపారు.జిల్లా నలుమూలల నుండి మొత్తం 42 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

విద్యార్థిని చదువుకు సాయం

ప్రజాశక్తి - మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని స్థానిక పెయింటర్స్ కాలనీకి చెందిన కీర్తిశేషులు తాతా రాంబాబు, నాగ వెంకట లక్ష్మీ స్వరూప దంపతుల కుమార్తె వేద వర్షినిత స్థానిక నిర్మల కాన్వెంట్ లో చదువుతూ ఇటీవల వచ్చిన 10వ తరగతి ఫలితాలలో 527/600 సాధించినది. తండ్రి లేని ఈ విద్యార్థిని తల్లి ఇండ్లలో కూలీపనులు చేసుకుంటూ చదివిస్తుండగా మైత్రీ ఫౌండేషన్ సభ్యులు భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న బి.ఎన్.ఆర్. గణేష్ గమనించి సోమవారం వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మన మైత్రీ ఫౌండేషన్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ తరపున అధ్యక్షులు కేసాని వేణు కుమార్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏ ఆర్ కే వరప్రసాద్, కోశాధికారి కనకరాజు, సభ్యులు యద్దనపూడి వెంకట రమణ,ఎ.వి.రావు పాల్గొన్నారు.

యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

యోగా ద్వారానే మానసిక ప్రశాంతత

ప్రజాశక్తి - మైలవరం : యోగాభ్యాసనాల ద్వారానే మానసిక ప్రశాంతత కలుగుతుందని మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి అన్నారు. స్థానిక ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగాసనాలు సాధనమన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగారావు, ఫిజికల్ డైరెక్టర్ మేజర్ స్వామి, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి ఇన్చార్జిలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు యాజమాన్యం

శ్రీ అక్షర ప్రైమ్ కళాశాలలో యోగా శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగా చేసేందుకు శ్రీ అక్షర ప్రైమ్ కళాశాలలో సోమవారం యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. కళాశాల చైర్మన్ గడుపూడి శ్రీరామ్, డైరెక్టర్ గడుపూడి కోటేశ్వరరావు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గడుపూడి శ్రీరామ్, డైరెక్టర్ గడుపూడి కోటేశ్వరరావు, యోగాంధ్ర కో – ఆర్డినేటర్లు డాక్టర్ కృష్ణ మోహన్, డాక్టర్. కవిత, యోగ గురూజీ గాడిపర్తి సీతారామారావు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గంపలగూడెం ఎఒగా వల్లభనేని

ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం మండల వ్యవసాయ అధికారిగా వల్లభనేని హరీష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గన్నవరం డివిజన్ ఉంగుటూరు మండలంలో పనిచేస్తూ, బదిలీపై గంపలగూడెం వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎఒ బి.సాయి, ఎ.కొండూరు మండలానికి బదిలీ అయ్యారు. సోమవారం హరీష్ కుమార్‌కు సాయి బాధ్యతలు అప్పగించారు. హరీష్ కుమార్ గతంలో గంపలగూడెం మండల వ్యవసాయ అధికారిగా ఒక పర్యాయం విధులు నిర్వహించిన విషయం విధితమే.

శ్మశాన భూమిని సర్వే చేయాలి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో జుజ్జూరు గ్రామంలో ఉన్న స్మశాన భూమిని సర్వే చేయాలని మండల కేంద్రంలో జుజ్జూర్ గ్రామాల్లో తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ స్మశాన భూమి సర్వే చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు గోపిశెట్టి జోగేశ్వరరావు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ ఏర్పాటుకు సంతకాల సేకరణ

సంతకాలు చేస్తున్న స్థానికులు

ప్రజాశక్తి - విజయవాడ : సుందరయ్య నగర్ 63 డివిజన్ మసీదు వద్ద ఉన్న పార్కు ఎదురుగా ఉన్న స్థలంలో స్థానికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ తిరుగుతూ సంతకాల సేకరణ నిర్వహించారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు మాట్లాడుతూ సుందరయ్య నగర్ సెంటర్‌లో బస్సు షెల్టర్ లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలం తడుస్తూ, వేసవికాలంలో ఎండల్లో రోడ్డు మీద నిలబడాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు బస్సులు వచ్చే వరకూ గంటల తరబడి రోడ్డు మీద నిలబడాలన్నారు. ఈ బస్ స్టాప్ వద్దకు సుందరయ్య నగర్, రాధానగర్, డాక్టర్స్ కాలనీ, విశాలాంధ్ర కాలనీ, ప్రకాష్ నగర్ ప్రాంత ప్రజలు వందలాది మంది రోజువారి పనులు చేసుకునే వారు, విద్యార్థులు ఈ బస్టాప్ వద్దే బస్సు ఎక్కాల్సి వస్తుందని అన్నారు. దీనిపై ఈ ప్రాంత ప్రజలతో కలిసి సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు పలు సార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సుందరయ్య నగర్ బస్ స్టాపు ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు షెల్టర్ కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమం సందర్భంగా ప్రజలనుండి అనూహ్యమైన స్పందన కనపడిందని అన్నారు. తాము చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాల సేకరణ చేసి, బస్ షెల్టర్ కోసం ప్రజల మద్దతు తెలిపారన్నారు. సేకరిస్తున్న సంతకాలను, షెల్టర్ ఆవశ్యకతపై ఆర్టీసీ, ట్రాఫిక్, మున్సిపల్, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల రూపంలో తెలియచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 63వ డివిజన్ కార్యదర్శి బొంగు రాంబాబు, డివిజన్ నాయకులు పి.సాంబిరెడ్డి, ఎల్.నిర్మల, పి,జగన్, టి.యర్రన్నలతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

భూ వివాదంలో భార్యాభర్తలపై దాడి



బాధితులు

ప్రజాశక్తి - వీరులపాడు : పెద్దాపురం గ్రామంలో తన అత్త మద్దినేని నిర్మల కుమారి తల్లి బొజ్జ సుశీలకు సర్వే నంబర్ 28/1 మూడు ఎకరాల 37 సెంట్లు వ్యవసాయ భూమి ఉందని బాధితులు తుమాటి లావణ్య, యాగమూర్తి తెలిపారు. ఆ భూమికి సంబంధించిన వివాదం 2012 నుంచి ఆ భూమిపై వివాదం తమ రెండు కుటుంబాల మధ్య జరుగుతోందని బాధితులు తెలిపారు. ఈ క్రమంలో ఆ భూమిపై నిర్మల కుమారి అక్రమంగా 2012లో పాస్‌బుక్‌లు తీసుకోవడంతో తాము కోర్టును ఆశ్రయించామన్నారు. ఆ భూమికి సంబంధించి కౌలు నిమిత్తం మొత్తం బొజ్జ సుశీల చూసుకుంటుందన్నారు. సోమవారం ఉదయం పెద్ద మనుషుల సమక్షంలో ఆ భూమికి సంబంధించి మాట్లాడుతున్న క్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, మద్యం వ్యాపారి నిమ్మల రాజేంద్ర మద్దినేని నిర్మల కుమారికి మద్దతుగా మద్దతుగా వచ్చి తమ భార్యాభర్తలపై దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్యకరమైన పదాలతో తమను దూషించాడని బాధితులు పేర్కొన్నారు. సాయంత్రం తాము ఇంటికి చేరుకోగా రాజేంద్ర అనుచరులు సుమారు పది మంది ఇంటిలో ప్రవేశించి తమపై కర్రలతో దాడి చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ ఘటనపై ఎస్ఐ అనీల్‌ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ముఠా కార్మిక నేత సుబ్బారెడ్డి వర్థంతి

ప్రజాశక్తి - విజయవాడ : సుబ్బారెడ్డి స్ఫూర్తితో ముఠా వర్కర్స్ యూనియన్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు పిలుపునిచ్చారు. ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వ్యవస్థాపకులు టి.సుబ్బారెడ్డి 6వ వర్ధంతి ఆలీ బేగ్ స్ట్రీట్ ముఠా సెంటర్‌లో ఘనంగా జరిగింది. ముందుగా సుబ్బారెడ్డి చిత్రపటానికి యూనియన్ నాయకులు, కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ సుబ్బారెడ్డి విజయవాడ నగరంలో ముఠా వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) ను ఏర్పాటుచేసి ముఠా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ కూలి రేట్లు పెంపుదలలో కీలకపాత్ర వహించారని అన్నారు ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కె. మధు బి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

పోలంపల్లి డ్యామ్ పరిశీలన

డ్యామ్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వత్సవాయి : ఆగిపోయిన పోలంపల్లి డ్యాం పనులను వెంటనే ప్రారంభించాలి రైతు సంఘం రాష్ట్ర నాయకులు కేవీవి ప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో నిర్మించిన రాజీవ్ మునేరి డ్యామ్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1942 ప్రాంతంలో ఈ ప్రాజెక్టును ఆనాటి అవసరాల రీత్యా బ్రిటిష్ ప్రభుత్వం ఆనకట్ట లాగా నిర్మించారని దాని ద్వారా ఎడమ కాలువకు దాదాపుగా 40 కిలోమీటర్లకు ఎక్కువగా ఉన్నా సబ్ ఛానల్ ద్వారా ఎంతో మంది రైతులకు పంటను పండించుకోవడానికి ఈ మునేరు సాగు, తాగునీరుకు ఉపయోగపడుతుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆనాడు 19 ఖానాలతో డ్యాం ఏర్పాటు చేశారని, ఇంజనీర్ల అంచనా, ధికారుల అంచనాలు తారుమారు కావడంతో ఒక పక్కకు కోతకు గురై నిరుపయోగంగా మారిందన్నారు. ఇప్పటికీ పడిన గండ్లను ఏ ప్రభుత్వాలు పూడ్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసంపూర్తిగా నిలిచిపోయిన ఈ డ్యామ్‌ను పూర్తిచేసి ఈసారి నిర్మాణంలో అవగాహన లోపం లేకుండా చూసుకోవాలని తెలంగాణ ప్రాంత ప్రజలకు ముంపు ప్రమాదం లేకుండా రిటైనింగ్ వాల్‌ను, 13 కిలోమీటర్లకు పైగా గైడ్ వాల్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్నిడి యల్లా మందారావ్, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చుండూరు సుబ్బారావు, కార్యవర్గ సీనియర్ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

బంగారు, వెండి ఆభరణాలు అప్పగింత

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థాన బంగారు, వెండి ఆభరణాలను సోమవారం అధికారులు అప్పగించే కార్యక్రమం చేపట్టారు. పూర్వ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు డిసెంబర్ 31న పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆధీనంలో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు ప్రస్తుత కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్‌కు అప్పగించారు. మంగళవారం దేవస్థానం బ్యాంకు లాకర్లలో ఉన్న వస్తువుల అప్పగింత కార్యక్రమం జరుగుతుందని దేవస్థానం గణాంక విభాగం అధికారులు తెలిపారు.

పోలీసులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - తిరువూరు : బదిలీపై తిరువూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ముగ్గురు కానిస్టేబుళ్లు ఎస్ఐ సత్యనారాయణ సమక్షంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గోపి, సంపత్ గంపలగూడెం నుండి, రవి ఎ.కొండూరు నుండి బదిలీపై వచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

వైసిపి నందిగామ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్‌గా అలీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ షేక్ యాకుబ్ అలీ (కట్టప్ప)ను నందిగామ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ నందిగామ మున్సిపల్ కౌన్సిల్ వైసిపి ఫ్లోర్ లీడర్‌గా నియమించారు.

ప్రభుత్వ వైఫల్యాలపై పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైసిపి మీడియా సెల్ రూపొందించిన పుస్తకాన్ని సోమవారం పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు బ్రాహ్మణ వీధిలో గల తన కార్యాలయంలో పశ్చిమ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో చేసిన వైఫల్యాలను ప్రజలకు తెలిసేలా ఈ పుస్తాకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ కార్పొరేటర్లు బండి పుణ్యశీల, మండెపూడి ఛటర్జీ, యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఇర్ఫాన్, పడిగిపాటి చైతన్య రెడ్డి, బాపతి కోటిరెడ్డి, గోదావరి గంగ, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, హయత్, దుర్గగుడి మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు, జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజి చైర్మన్ గౌస్ మొహిద్దీన్, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం' అనే వైసిపి పుస్తకం నందిగామ ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు.

మనమిత్ర వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు, ఇతర సేవల కోసం మనమిత్ర-వాట్సాప్ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను కోరారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుకు సంబంధించిన అనుమతులను సింగిల్ విండో పద్ధతిలో తక్షణమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ సేవలను అరచేతిలోనే పొందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర-వాట్సాప్ సేవలను పరిశ్రమల రంగానికి సైతం విస్తరించారన్నారు. పరిశ్రమలకు సంబంధించిన సేవలను పొందేందుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదని, 13 రకాల సేవలను మనమిత్ర-వాట్సాప్ ద్వారా పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సముద్ర నాచు పెంపకానికి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మత్స్యకార మహిళలను సమకూర్చాలని, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పారిశ్రామికవేత్త కనకదుర్గ కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా వ్యర్థ కాటన్ దుస్తులతో పర్యావరణహిత సంచులు, పరీక్ష ప్యాడ్లు, సెల్ఫోన్ స్టాండ్లు తదితర వస్తువులను తయారు చేస్తున్నామని, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ఆమె కలెక్టర్ను కోరగా, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ అధికారికి ఆయన సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, డిపిఓ జే అరుణ, మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి గోపాలకష్ణ తదితర శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

బందరు డిడిఒగా మహమ్మద్ రజావుల్లా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారిగా మహమ్మద్ రజావుల్లా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన రజావుల్లా ఇటీవల జరిగిన బదిలీల్లో మచిలీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారిగా వచ్చారు. తొలుత జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క ను అందజేసిన నూతనంగా బాధ్యతలు చేపట్టారు.

పంట కాల్వలు, డ్రైనేజీల అభివృద్ధికి చర్యలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఘంటసాల : అవనిగడ్డ నియోజకవర్గంలో పంట కాలువలు, డ్రైనేజీల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలో జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన పంట కాలువలు, మురుగు కాలువల్లో ఆపరేషన్స్ అండ్ మైంటెనెన్సు నిధులతో తూటికాడ, గుర్రపు డెక్క నిర్మూలన పనులు చురుకుగా సాగుతున్నాయి. వేములపల్లి, యార్లగడ్డ, వక్కలగడ్డ, చల్లపల్లి, పుచ్చగడ్డ, దేవరకోట వరకూ పన్నెండు కిలోమీటర్లు ప్రవహించి ఆయకట్టు మురుగును గుండేరులో కలిపే చిల్లలవాగు మైనర్ డ్రైనేజీలో స్ప్రేయింగ్ పనులు ఘంటసాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ అయినపూడి భానుప్రకాష్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘంటసాల మండలం దేవరకోటలో సోమవారం పరిశీలించారు. రైతులకు వ్యవసాయ సీజనులో ఏ విధమైన ముంపు సమస్య తలెత్తకుండా పనులు చేయించాలని సూచించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.

తెలుగు పాంట్లు రూపకల్పనకు బుద్ధప్రసాద్ కృషి

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు ఫాంట్స్ రూపకల్పనకు ఉమ్మడి రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులుగా మండలి బుద్ధ ప్రసాద్ కృషి అపూర్వమని మలేషియా కస్తూరి విజయం పబ్లికేషన్స్ సహాయ వ్యవస్థాపకులు సుధీర్ రెడ్డి సామిరెడ్డి అన్నారు. సోమవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాదును ఆయన మర్యాదపూర్వకంగా కలసి సత్కరించి తెలుగు వెలుగు పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలోనే తెలుగు గూగుల్ పాంట్స్ స్పెల్ చెకర్ అవసరాన్ని దూరదష్టితో బుద్ధ ప్రసాద్ గుర్తించి అప్పటి ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సహకారంతో తెలుగు గూగుల్ ఫండ్స్ తయారు చేయించి గూగుల్ సహకారంతో వినియోగంలోకి తెచ్చారన్నారు. నాటి ఫాంట్స్ లో ఒకటైన మండలి ఫాంట్ ద్వారా తమ పబ్లికేషన్ ద్వారా నాలుగు సంవత్సరాల నుండి 125 పుస్తకాలు 100 దేశాల్లో ప్రింట్ అండ్ డిమాండ్ పద్ధతిలో తెలుగు రచనలు పరిశోధనాత్మక గ్రంథాలు కవితలు ప్రచురించినట్లు సుధీర్ రెడ్డి తెలిపారు.



తెలుగు వెలుగు పుస్తకాన్ని బుద్ధ ప్రసాదుకు అందజేస్తున్న సుధీర్ రెడ్డి

'శాతవాహన' పరిరక్షణకు న్యాయ సహకారం అందించండి

- బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాషాకు వినతి

బిబిఎ అధ్యక్షులు బాషాకు వినతిపత్రం అందిస్తున్న పరిరక్షణ కమిటీ అధ్యక్షులు వి.సాంబిరెడ్డి తదితరులు

విజయవాడ : కూల్చివేతకు గురైన విజయవాడ శాతవాహన కళాశాల సమస్యపై స్పందించి పరిష్కారానికి న్యాయపరమైన అండదండలు ఇచ్చి కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరుతూ బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ కుద్దూస్ బాషాకు సోమవారం కళాశాల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. గత పదేళ్లకుపైగా ఈ కళాశాల వివాదంలో ఉంటూ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉన్న వివరాలు కొంత మేర తమ దష్టిలో ఉన్నాయని ఈ సందర్భంగా బాషా పేర్కొన్నారు. కళాశాల భవనాలు కూల్చివేయడం సరికాదని, దీనిపై న్యాయపరంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్, కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ ఉయ్యూరు సాంబిరెడ్డి, బిబిఎ పూర్వ అధ్యక్షులు సంపర శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది నాగేశ్వరరావు, ప్రచార కమిటీ కన్వీనర్ మోతుకూరి అరుణకుమార్, పొలిమేర తాతారావు, వల్లూరు నాగబాబు, సైనుద్దిన్, నరేంద్ర, కిరణ్, వేముల శ్రీనివాస్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని విమర్శించే స్థాయి పేర్ని కిట్టుకు లేదు : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నియోజకవర్గ అభివద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను విమర్శించే స్థాయి వైసీపీ నేత పేర్ని కిట్టుకు లేదని నియోజకవర్గ టీడీపీ నాయకులు అన్నారు. సోమవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టీడీపీ నగర, రూరల్ కమిటీ నాయకులు, తెలుగు మహిళా విభాగం నాయకురాళ్లు పాత్రికేయుల సమావేశం నిర్వహించి మంత్రి కొల్లు రవీంద్రపై పేర్ని నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. మచిలీపట్నంలో ఏదైన అభివద్ధి జరిగిందా..? అంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలోనే అన్న విషయాన్ని పేర్ని కిట్టు, అతని తండ్రి పేర్ని నాని తెలుసుకుంటే బాగుంటుందన్నారు. పదవులను అడ్డం పెట్టుకుని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నది మీ తండ్రి పేర్ని నాని కాదా అని ప్రశ్నించారు. బందరు పోర్టు గురించి మాట్లాడే కనీస అర్హత పేర్ని కుటుంబానికి లేదన్నారు. ముడుపులకు కక్కుర్తి పడి నాడు పోర్టును గోగులేరుకు అమ్మింది మీ తండ్రే కాదా అని ప్రశ్నించారు. నాడు కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు నేతత్వంలో పోర్టు సాధన సమితిని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన విషయాన్ని మరచిపోయారా అని ప్రశ్నించారు. పేర్ని నాని కుమారుడు కిట్టు వాస్తవాలు తెలుసుకోకుండా వయసుకు మించిన విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే దుర్గా ప్రసాద్, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ కుమార్, నగర మాజీ కార్యదర్శి పిప్పళ్ల వెంకన్న, బందరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కాటం మధుసూదనరావు, తెలుగు మహిళలు లంకిశెట్టి నీరజ, పాలపర్తి పద్మజ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు రావని వీరంకిలాకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు. పరిసరాల పరిశుభ్రతపై సోమవారం మండలంలోని కపిలేశ్వరపురం, వీరంకిలాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మలేరియా వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు అతి సారా వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కపిలేశ్వరపురం సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ తైక్వాండో పోటీలకు 'అమలి' విద్యార్థులు

- రాష్ట్రస్థాయిలో పోటీల్లో గోల్డ్‌మెడల్స్

విజయవాడ : ఈనెల 9, 10, 11 తేదీల్లో అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో విజయవాడ సత్యనారాయణపురం ముత్యాలంపాడులోని అమలి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ మేరీ శారద తెలిపారు. సబ్ జూనియర్స్ బాలికల 26-29 కిలోల విభాగంలో జి.యోగ్యాశ్రీ మహలక్ష్మి గోల్డ్ మెడల్, ఫైర్ ఉమెన్ విభాగంలో గోల్డ్ మెడల్, గ్రూప్ ఉమెన్ విభాగంలో గోల్డ్‌మెడల్, ఓవర్ 47 ప్లస్ కిలోల విభాగంలో జి.లియో సోనల్ గోల్డ్ మెడల్, అండర్-22 కిలోల విభాగంలో జి.నిత్యాశ్రీ అభిగ్న బ్రాంజ్ మెడల్, సబ్ జూనియర్స్ ఇండివిడ్యువల్ ఉమెన్స్ విభాగంలో, పెర్ ఉమెన్స్ విభాగంలో జి.మోనీస్ గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు తెలిపారు. దీంతో ఈనెల 23, 24, 25 తేదీల్లో హరిద్వార్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను, కోచ్ ఎం.అంకమ్మరావును సిస్టర్ శారద, పిఇటి ఆర్జా వెంకటేశ్వరరావు అభినందించారు.

కనపర్తిపై చర్యలు కోరుతూ సిజెకు లేఖ

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి నేత నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ఆంధ్రజ్యోతి న్యూస్ ఛానల్ సంపాదకీయ బందంపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తికి అవనిగడ్డ వైసిపి యువనేత బడే గౌతమ్ లేఖ రాశారు. ఈ మేరకు సోమవారం అవనిగడ్డలో బడే గౌతమ్ విలేకరులతో మాట్లాడుతూ 2025 జూన్ 7న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ లో ప్రచారం చేసిన ఓ కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టులు, సిబిఐ కోర్టుల న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత వచ్చే పదవుల కోసం ఆశపడటం దుర్మార్గమని చేసిన నిరాధారమైన అవమానకరమైన వ్యాఖ్యలపై గౌతం సిజేఐకి లేఖ రాసినట్లు తెలిపారు. న్యాయవ్యవస్థ గౌరవం స్వాతంత్రాన్ని దెబ్బతీసేలా న్యాయమూర్తులకు పరువు నష్టం కలిగించేలా అపకీర్తికరమైన ప్రకటనలు ఉన్నాయని ఆరోపిం చారు. కోర్టు ధిక్కార చట్టం 1971 లోని సెక్షన్ 15 కింద సుప్రీం కోర్టు సుమోటోగా విచారణకు తీసుకోవాలని గౌతమ్ కోరారు.

గన్నవరం, ఉంగుటూరు ఎఒలుగా శివప్రసాద్, రమేష్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం వ్యవసాయ అధికారిగా కె. శివప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మొవ్వ మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. గన్నవరంలో పనిచేస్తున్న రజని ఇబ్రహీంపట్నంకు బదిలీ అయ్యారు. గన్న వరం మండలంలో రైతు సోదరులకు ప్రభుత్వ సేవలను చేరువ చేయడానికి కృషి చేస్తామని ప్రసాద్ తెలిపారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా జి రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రమేష్ ఏలూరు జిల్లా దెందులూరు మండలం నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన హరీష్ కుమార్ ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంకు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి దుర్గా నాగేశ్వరరావు, షేక్ రసూల్ పాల్గొన్నారు.

డిజిటల్ ఆర్థిక వ్యవహారాలపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చేతివత్తుల కళాకారులు, నేత కార్మికులు, మహిళా వ్యవస్థాపకులు , స్వయం సహాయక బృందాలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై అవగాహన కల్పిస్తున్నట్లు ఫ్లిప్‌కార్డు కార్పొరేట్ ఆఫీసర్ రజనీష్ కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. స్వదేశీ ఈ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఎంఎస్‌ఎంఈ ఆన్‌బోర్డింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించిందని తెలిపారు. ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్‌లోకి ప్రవేశించడానికి, తమ వ్యాపారాలను ఆన్‌లైన్‌లో పెంచుకోవడానికి అవసరమైన పరిజ్ఞానం, సాధనాలను ఎంఎస్‌ఎంఈ ఆన్‌బోర్డింగ్ వర్క్‌షాప్ అందించిందన్నారు. ఈ వర్క్‌షాప్, స్వయం ఉపాధి, వ్యవస్థాపకత కోసం స్థానిక సమాజాల సామర్థ్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్ ఆఫర్‌లపై సమాచారాన్ని అందించడంపై ప్రధానంగా దృష్టి సారించి తీర్చిదిద్దిన ఈ వర్క్‌షాప్ లో చేతివృత్తులవారు, నేత కార్మికులు, కళాకారుల సంఘాలకు వారి వ్యాపారాలను పెంచుకోవడానికి జాతీయ మార్కెట్ అవకాశాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సమర్థ్ కార్యక్రమం ద్వారా ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌తో కొత్త వృద్ధి అవకాశాలను అందించడం ద్వారా వారికి మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

నందిగామ మున్సిపల్ కమిషనర్‌గా లోవరాజు బాధ్యతలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ, మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా జి.లోవరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ జి.లోవరాజు ఎపి ప్రభుత్వ విప్ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపాలిటీ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు మున్సిపల్ కమిషనర్‌గా మనోజ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ కమిషనర్‌గా మనోజ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన లోవరాజు బదిలీపై నందిగామ మున్సిపాల్టీకి వెళ్ళారు. గతంలో మనోజ తిరువూరులో మేనేజర్‌గా పనిచేశారు. 2022లో బదిలీపై నూజివీడు మున్సిపాల్టీకి మేనేజర్‌గా వెళ్లారు. ఇటీవల పదోన్నతి పొందిన మనోజ కదిరి మున్సిపల్ కమిషనర్‌గా వెళ్ళి అక్కడి నుంచి తిరువూరుకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించి మనోజను టౌన్ ప్లానింగ్ అధికారి నాగమల్లేశ్వరరావు సిబ్బందితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

ఎఐతో విస్తృతంగా స్టార్టప్ అవకాశాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను సద్వినియోగం చేసుకోగలిగితే విస్తృతమైన స్టార్టప్, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అమెరికాకు చెందిన ట్రోపోలీప్ కంపెనీ సిఇఒ ప్రదీప్ పులిపాటి అన్నారు. కెబిఎన్ పిజి కళాశాల ఎంసిఎ విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'రివల్యూషనరీ అప్లికేషన్స్ ఆఫ్ ఎఐ ఇన్ రియల్ వరల్డ్' అనే అంశం మీద గెస్ట్ లెక్చర్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రదీప్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న నవీన మార్పులు, వివిధ రంగాల్లో (వాణిజ్యం, వైద్యం, రవాణా, విద్య, వ్యవసాయం) ఎఐ వల్ల కలుగుతున్న ప్రయోజనాలు, మనదేశంలో ఎఐ వృద్ధికి ఉన్న అవకాశాలను వివరించారు. ఎఐ, మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, న్యూరల్ నెట్‌వర్క్స్, నేచురల్ లెర్నింగ్ ప్రాసెసింగ్, జనరేటివ్ ఎఐ తదితర భావనలను ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ట్రోపోలీప్ సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన ప్రాజెక్టుల ఉదాహరణల ద్వారా విద్యార్థులకు సమకాలీన అంశాల పట్ల స్పష్టమైన అవగాహన కలుగజేశారు. ఎఐ రంగంలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే దిశగా విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, పి.జి విభాగం డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్, ఎంసిఎ విభాగాధిపతి డాక్టర్ వి.టి.రామ్ పవన్ మల్లాది, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు.

సిఇఒ ప్రదీప్‌ను సన్మానిస్తున్న దృశ్యం

యోగాసనాలపై రాష్ట్ర స్థాయి పోటీలు

సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి

యోగాసనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి తదితరులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కళాత్మకమైన యోగాసనాలతో ప్రజలకు మరింత చైతన్యం చేసేందుకు యోగాసనాలపై విభిన్న పోటీలను నిర్వహించి నైపుణ్యవంతుల్కైన కళాకారులతో యోగాసనాలకు విస్తృత ప్రాచుర్యం కల్పిస్తున్నామని సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే టీమ్‌లను ఎంపిక చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల విజేతలతో సోమవారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సమీపంలోని డాన్‌బాస్కో పబ్లిక్ స్కూల్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పోటీలను సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం హెల్త్ డ్కెరెక్టర్ డా. ఎ.సిరి మాట్లాడుతూ కళాత్మకమైన అంశాలతో కూడిన యోగాసనాలను ప్రదర్శించడం ద్వారా ప్రజలను యోగా పట్ల మరింత చైతన్యవంతులను చేయాలనే లక్ష్యంతో వివిధ విభాగాలలో యోగాసనాలపై పోటీలను నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. యోగా నృత్యం, యోగా చిత్రలేఖనం, యోగా ఫోటోగ్రాఫీ, యోగా స్లోగన్, వంటి అంశాలపై జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి విజేతలకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను గుర్తించనున్నామన్నారు. అంతార్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మాసోత్సవాల ద్వారా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షాలాధి మంది ప్రజలను చ్కైతన్యవంతులను చేసి యోగాసనాల వైపు ఆకర్షితులను చేశామన్నారు. జనాభాలో కనీసం 40 శాతం రిజిస్టేషన్ చేయించాలనే లక్ష్యంతో 2 కోట్ల 20 లక్షల మందిని యోగాలో రిజిస్ట్రేషన్ చేశామన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో వీరికి శిక్షణ ఇచ్చామన్నారు. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేశామన్నారు. రిజిస్ట్రేషన్ అయిన వారందరికి యోగాపై శిక్షణ ఇచ్చామని, వీరికి శిక్షణ ఇచ్చేందుకు ప్రతి జిల్లాలో మాస్టర్ ట్రైనర్స్‌ను గుర్తించి ఒక్కొక్క జిల్లాకు 100 మంది మాస్టర్ ట్రనర్స్‌తో ఐదు రోజులు శిక్షణ ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1లక్ష 25 వేల మంది శిక్షకులు యోగా కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. 2 కోట్ల 20 లక్షల మంది ప్రజలకు శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు 15 కేటగిరిలో జూనియర్, యంగ్, సీనియర్ గ్రూపులలో గెలుపొందిన విజేతలు మండల, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా జిల్లా వార్డు గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున యోగా నిర్వహించి పలు విభాగాలలో పోటీలు నిర్వహించామన్నారు. జిల్లాలో 10 లక్షల మందికి యోగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో నిర్వహించే పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నాంచారయ్య, డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డాక్టర్ వి.రాణి, ఆయుష్ అధికారి డాక్టర్ రామత్లేహీ మేరుగు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - మైలవరం : అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మైలవరం ప్రాజెక్టు కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి పెద్దలు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారని నేడు అధికారంలోకి రాగానే అంగన్వాడీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. 2019లో మోడీ ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాల్లో కేంద్ర వాటాన్ని పెంచుతామని హామీ ఇచ్చారని ఆరేళ్లయిన హామీ నెరవేరలేదన్నారు. సంక్షేమ పథకాల అమలు కోసం పెద్ద ఎత్తున పోరాడటానికి అంగన్వాడీలందరూ సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బాల సంజీవని యాప్‌లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిడిపిఒకు అందజేశారు. సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఆర్‌వి పుష్పకుమారి, టి.శారద, కె.సరోజిని, ఉష, పద్మ, ప్రమీల, రమాదేవి పాల్గొన్నారు.

తిరువూరు : తమకు ప్రభుత్వ ఉద్యోగి వేతనమైనా ఇవ్వండి, సంక్షేమ పథకాలైన అమలుచేయండంటూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తిరువూరు కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సిడిపిఒ కృష్ణ కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బలగాని వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి పెద్దలు చిరుద్యోగులకు సంక్షేమ పథకాలు అమలుచేస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని నేడు అధికారంలోకి రాగానే అంగన్వాడీలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని చిలకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ యుడిసి రామకోటేశ్వరావుకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాము మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగులని తిరస్కరిస్తున్నారని అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ గౌస్ మియా, ప్రాజెక్ట్ కార్యదర్శి టి.మధుకుమారి, సెక్టార్ లీడర్స్ సుశీల, జానమ్మ, పాల్గొన్నారు. **నందిగామ :** సోమవారం నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్, పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామలో పట్టణాల పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న మున్సిపల్, ఇంజనీరింగ్, పారిశు ధ్యం, ఎన్ఎంఆర్, కార్మికులకు షరతులు లేకుండా 'తల్లికి వందనం పథకం'తో సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేసేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నందిగామ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిడిపిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు.

మైలవరంలో ఆందోళన చేసి వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

నందిగామలో ఆందోళన చేస్తున్న కార్మికులు

తిరువూరులో...

జగ్గయ్యపేటలో...

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.